Registered No. HSE-49. [Price : Rs.**1-00** Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 1 ] AMARAVATI, MONDAY, 31st JANUARY, 2022.**

## ANDHRA PRADESH ACTS, ORDINANCES AND REGULATIONS Etc.,

The following is the authoritative text in English Language of the Ordinance promulgated by the governor on the 30th January, 2022 is being published under Article 348(3) of the Constitution of India for general information:-

## ANDHRA PRADESH ORDINANCE No. 1 OF 2022.

Promulgated by the Governor in the Seventy Third Year of the Republic of India.

**AN ORDINANCE FURTHER TO AMEND THE ANDHRA PRADESH PUBLIC EMPLOYMENT (REGULATION OF AGE OF SUPERANNUATION) ACT, 1984.**

Whereas, the age of superannuation of Government employees has been prescribed as 55 years vide the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984. For the Last Grade Service employees, the age of superannuation has been fixed as 60 years.

And whereas, the Principal Act has been further amended during the year 2014 enhancing the age of superannuation from 58 years to 60 years to the State Government employees etc., w.e.f 02.06.2014

vide the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Act, 2014 (Act No.4 of 2014);

And whereas, there has been significant improvement in the average life expectancy compared to that in 2014. As per the world Health Organization, the global average life expectancy in 2019 around 73 years and the average Indian lived up to 70 years. There has been improved health conditions in general also;

And whereas, it is considered that in order to utilize the experience and expertise of the senior employees and considering the increased life expectancy and improved health conditions in general, proposed to enhance the current age of superannuation of 60 years to 62 years to all the State Government employees covered under the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984 and to give effect to the decision from 01.01.2022. In order to give effect to the above, it is necessaiy to promulgate an ordinance.

And whereas, section 2 of the Ordinance seeks to give effect to the above decision.

And whereas, section 3 of the Ordinance is necessitated as consequence to the amendment of the Clause 3A(2) by the State of Telangana in the 1984 Act (in application to Telangana) by Act No.3 of 2021 which came into force w.e.f. 30.03.2021.

And whereas, the subject matter needs immediate action in view of the fact that if necessary amendments to the Statute are not immediately affected, the tenure and the retirement dates of the serving public servants would be affected. In view of the existing conditions arising from the upsurge of covid in the immediate past, and the legislature of the State is not in session, the above stated circumstances require immediate action.

And whereas, the Legislature of the State is not now in session and the Governor of the Andhra Pradesh is satisfied that circumstances exist which render if necessary for him to take immediate action.

Now, therefore, in exercise of the powers conferred by the Clause (1) of Article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance;-

1. (i) This Ordinance may be called the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Ordinance, 2022. Short title and commencement.

(2) It shall be deemed to have come into force on the 1st January 2022.

2. In the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984, (hereinafter referred to as the principal Act), in section 3,- Amendment of Section 3. Act 23 of 1984.

(1) in sub-section (1), for the words "sixty years" the words "sixty two years" shall be substituted,

(2) in sub-section (2), for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

(3) in sub-section (3),-

(a) for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

(b) in Explanation-II, for words "sixty years", the words "sixty two years" shall be substituted

(4) in sub-section(4),-

(a) in clause (a), for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

(b) in clause (b), for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

3. In the Principal Act, in section 3A, in sub- section (2),- Amendment of section 3A.

(1) for the words "fifty eight years", the words "sixty one years" shall be substituted.

(2) for the words "sixty years" wherever it occurs, the words "sixty two years" shall be substituted.

**BISWA BHUSAN HARICHANDAN**
*Governor of Andhra Pradesh*

**VADDADI SUNITHA,**
Secretary to Government (FAC),
Legal and Legislative Affairs & Justice,
Law Department.

Registered No. HSE/49.

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART -IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 1 ]  AMARAVATI,  MONDAY,  31st JANUARY, 2022.**

## ANDHRA PRADESH ACTS, ORDINANCES AND REGULATIONS Etc.,

**ఆంధ్రప్రదేశ్ చట్టములు, అధ్యాదేశములు మరియు వినియమములు మొదలగునవి.**

2022, జనవరి,30వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశపు ఇంగ్లీషు భాషలోని అధికార పాఠమును భారత సంవిధానము యొక్క 348(3) అనుచ్ఛేదము క్రింద అందరి ఎరుక నిమిత్తము ప్రచురించబడుచున్నది.

**2022లోని 1వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో గవర్నరుచే జారీ చేయబడినది.

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984ను ఇంకనూ సవరించుటకైన అధ్యాదేశము.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరములుగా విహితపరచినందుననూ మరియు ఆఖరు గ్రేడు సర్వీసు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరములుగా నిర్ణయించినందుననూ;

మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2014 (2014లోని 4వ చట్టము) ద్వారా 02-06-2014 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మొదలగు వారికి పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరములకు పెంచుతూ 2014వ సంవత్సరములో ప్రధాన చట్టమును ఇంకనూ సవరించినందుననూ;

మరియు, 2014లో ఉన్నట్టి జీవిత కాలముతో పోల్చినపుడు సగటు జీవిత కాలములో చెప్పుకొనదగిన మెరుగుదల ఉన్నందుననూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 2019లో ప్రాపంచిక సగటు జీవిత కాలము దాదాపు 73 సంవత్సరములుగాను మరియు భారతీయ సగటు జీవిత కాలము 70 సంవత్సరములుగాను ఉన్నందున మరియు సాధారణ ఆరోగ్య పరిస్థితులు మెరుగైనందుననూ;

మరియు, సీనియర్ ఉద్యోగుల అనుభవము మరియు నైపుణ్యాన్ని వినియోగించుకొనుటకుగాను మరియు పెరిగిన జీవిత కాలమును, మెరుగుపడిన సాధారణ ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోనికి తీసుకొనుచూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 క్రిందకు వచ్చే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరి ప్రస్తుత పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరములకు పెంచవలెనని మరియు సదరు నిర్ణయమును 01-01-2022 నుండి అమలు చేయుటకు ప్రతిపాదించవలెనని పర్యాలోచించడమైనది. పై ప్రతిపాదనను అమలుపరచుటకు గాను ఈ అధ్యాదేశమును జారీచేయుట అవసరమైయున్నది;

మరియు, అధ్యాదేశములోని 2వ పరిచ్ఛేదము పై నిర్ణయాన్ని అమలుచేయాలని ఉద్దేశిస్తున్నందుననూ;

మరియు, 30-03-2021 నుండి అమలులోకి వచ్చిన 2021లోని 3వ చట్టము ద్వారా, తెలంగాణా రాష్ట్రం 1984 చట్టములో (తెలంగాణాకు వర్తింపు) ఖండము 3ఏ(2)ను సవరించిన పర్యవసానంగా, అధ్యాదేశములోని 3వ పరిచ్ఛేదము ఆవశ్యకమై ఉన్నందుననూ;

మరియు, చట్టానికి అవసరమైన సవరణలు తక్షణమే వర్తింపులోకి రానట్లయితే, ప్రభుత్వ ఉద్యోగుల పదవీకాలం మరియు ఉద్యోగ విరమణ తేదీలు ప్రభావితమవుతాయనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తావనలోని విషయాంశముపై తక్షణ చర్య తీసుకోవలసిన అవసరమున్నది. గడచిన ఇటీవల కాలంలో కోవిడ్ ఆకస్మికంగా పెద్ద ఎత్తున వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మరియు రాష్ట్ర శాసనమండలి సమావేశములో లేనందుననూ, పైన తెలిపిన పరిస్థితులపై తక్షణ చర్య తీసుకోవలసిన అవసరమున్నందుననూ;

మరియు, రాష్ట్ర శాసనమండలి ఇప్పుడు సమావేశములో లేనందుననూ మరియు వెంటనే చర్య తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవని ఆంధ్రప్రదేశ్ గవర్నరు అభిప్రాయపడినందుననూ;

భారత సంవిధానములోని 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ, గవర్నరు ఇప్పుడు, ఇందుమూలంగా ఈ క్రింది అధ్యాదేశమును జారీచేయుచున్నారు:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ అధ్యాదేశమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2022 జనవరి 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 3వ పరిచ్ఛేదములో,– 3వ పరిచ్ఛేదమునకు సవరణ. 1984లోని 23వ చట్టము.

(1) ఉప–పరిచ్ఛేదము (1)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(2) ఉప–పరిచ్ఛేదము (2)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(3) ఉప–పరిచ్ఛేదము (3)లో,–

(ఎ) "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(బి) విశదీకరణ–IIలో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(4) ఉప–పరిచ్ఛేదము (4)లో,–

(ఎ) ఖండము (ఎ)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(బి) ఖండము (బి)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

3. ప్రధాన చట్టపు 3ఏ పరిచ్ఛేదములోని ఉప–పరిచ్ఛేదము (2)లో,– 3ఏ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) "యాభై ఎనిమిది సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై ఒక సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(2) "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా అవి ఎక్కడ వచ్చిననూ, "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

**బిశ్వభూషణ్ హరిచందన్,**
ఆంధ్రప్రదేశ్ గవర్నరు.

**వడ్డాది సునీత,**
ప్రభుత్వ కార్యదర్శి (ఎఫ్ఎసి),
న్యాయ, శాసన వ్యవహారములు మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

Printed and Published by the Commissioner of Printing, Government of Andhra Pradesh, at A.P. Legislative Assembly Press, Velagapudi, Amaravati.